మహిళలతోనే సమాజాభివృద్ధి

విశాలాంధ్ర -విజయవాడ(చిట్టినగర్): సమాజంలో సహనంతో అలుపెరగని పోరాటం చేస్తున్న మహిళలతోనే సమాజాభివృద్ధి సాధ్యమని మోడ్రన్ అకాడమీ లెక్చరర్ మూలి ఝాన్సీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం, మనువాద రాజకీయాలను ప్రతిఘటిద్దాం, మహిళా హక్కులను పరిరక్షించుకుందాం అనే అంశాలపై జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఝాన్సీ పాల్గొని ముందుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ సమాజంలో లేదా కుటుంబంలో మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే శక్తి రావటమే మహిళా సాధికారత అన్నారు. అన్ని రంగాలలో మహిళలు దూసుకెళ్లేందుకు ప్రభుత్వం ఉందని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. మరోవైపు 78% బాల్యవివాహాలున్నాయని, రాబోయే 10 సంవత్సరాలలో పె రిగే అవకాశం ఉందని సర్వేలు వెల్లడిస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవాని మాట్లాడుతూ 1910 నుండి జర్మనీ, న్యూయార్క్ లలో వెట్టి చాకిరీ విముక్తికై, 25 వెలమందితో మహిళా సమాన హక్కుల కోసం చేసిన పోరాటం, 1917 లో ఓటు హక్కు సాధించుకోవడం ప్రాముఖ్యత పెరిగిందన్నారు. అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి పిలుపులో భాగంగా 1975 నుండి సంవత్సరానికో స్లోగన్ తో (మార్చి 8) అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. ప్రజలు అప్రమత్తమై పేదల అవసరాలకై పనిచేసే ప్రతినిధులను ఓట్లు వేసి ఆదరించాలని పిలుపునిచ్చారు.

సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ (సభ ఉద్దేశాన్ని) నేపద్యాన్ని వివరించారు. బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరి బ్యాంక్ ఖాతాలోకి 15 లక్షలు వేస్తానని, రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చాక రైల్వే, విమాన, నౌకాయాన, ఇలా అన్ని ప్రైవేటీకిరిస్తున్నారని అన్నారు. తమ్మిన పోతరాజు, ఉప్పలపాటి రామచందర్ రాజు, కాకర్లపూడి సుబ్బరాజు, నాజర్ వలి కమ్యూనిస్టు పార్టీ శాసనసభ్యులుగా ఎన్నుకోబడి రాష్ట్ర అభివృద్ధి కోసం, విజయవాడ నగర అభివృద్ధి కోసం కృషి చేస్తూ నిజాయితీగా పనిచేసే ప్రజల హృదయాలలో స్తానాన్ని నిలుపుకున్నారని, వీరి ఆశయాలకనుగునంగా కృషి చేస్తున్నామని, అవినీతిపరులకు ఓటు ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలని, నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అతిథులను ఆహ్వానించారు. అధ్యక్షురాలు ఓర్సు భారతి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మహిళా సమాఖ్య ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ దుర్గా కోటేశ్వరరావు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు ప్రసంగించారు. ముందుగా ప్రియా నాట్యమండలి గాయకులు ఎస్కే నజీర్, జె ఎం సుబ్రహ్మణ్యశర్మ మహిళాభ్యుదయ గేయాలను ఆలపించి సబికులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య వివిధ డివిజన్ కమిటీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ శ్రమదానం

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): వన్ టౌన్ తారాపేట ఆర్ఆర్ అప్పారావు వీధి డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను శ్రమదానంతో తొలగిస్తున్న ఏఐవైఎఫ్ యువజన బృంద నాయకులు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రమదానం సందర్భంగా ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కే భార్గవ మాట్లాడుతూ వన్ టౌన్ పాతబస్తీ డ్రైనేజీ వ్యవస్థని మెరుగుపరచాలని, మురుగునీరుపారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ ప్రాంతంలో అధికంగా స్కూల్ విద్యార్థులు ఉండడం వల్ల మురుగునీరు పారుదల లేకపోవడంతో దుర్వాసన వచ్చి దోమలు పెరిగి, పిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారన్నారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులు వేగంగా చర్యలు తీసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర ఉపాధ్యక్షులు ఎస్ మోహన్ కుమార్, సహాయ కార్యదర్శి లంకే సాయి, నాయకులు కే సూరిబాబు, రమేష్ , దుర్గారావు, అబ్దుల్ ఖయుం, జానీ బాబా, నరసింహారావు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

రోడ్ల దుస్థితి, పూడ్చడానికి ఇంకెన్ని నెలలు...?

ప్రజల ఇబ్బందులు పట్టవా..?

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్): 47 వ డివిజన్ తమ్మిన కనకమ్మ (టేనర్ పేట) రోడ్డు దుస్థితి అద్వానంగా ఉందని సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. సిపిఐ 46,47 వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పైపులైన్ల కోసం త్రవ్విన తమ్మిన కనకమ్మ రోడ్డు ను పర్యటించిన నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ పాలక పక్షానికి ప్రజాప్రతినిధుల పనితీరుకు టి ఎం హెచ్ స్కూల్ రోడ్డు నిదర్శనమన్నారు. మంచినీటి పైపులైన్ల కోసం రోడ్డు నిర్మాణ పనులు రూ 30 లక్షల అంచనాలతో ప్రారంభించి నెలలు గడుస్తున్నా.. తవ్విన రోడ్లు పూర్తి చేయకపోవడం కొండ ప్రాంత ప్రజలకు ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయని కారణంగా రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయని తెలిపారన్నారు. గత నెల 7న సిపిఐ మాజీ కార్పొరేటర్ డివి రమణబాబు ఆధ్వర్యంలో మేయర్, మున్సిపల్ అధికారులకు వినతి పత్రాలు సమర్పించారని గుర్తు చేశారు. నగర మేయర్ పక్కనే ఉన్న డివిజన్ లో సమస్యను పట్టించుకోకపోవడం, ఎమ్మెల్యే నియోజకవర్గ బదిలీ అయ్యి ఎన్నికల ప్రచారంలో వుండి, నాలుగు నెలలుగా నియోజకవర్గ సమస్యల కృషిని విస్మరించటం ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్ కు నిధులు సకాలంలో చెల్లించాలని, ప్రజలను ప్రమాదాల నుండి రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టు రమణారావు, కార్యవర్గ సభ్యులు డి.వి. రమణబాబు, డివిజన్ కార్యదర్శులు ఆర్ మైకేల్, కరోతి వెంకటేశ్వరరావు, బోరా రామకృష్ణ, సింగరాజు సాంబశివరావు ఆర్. యాకోబ్, ఎస్వీ రమణ, రెడపంగు ప్రభుదాసు, స్థానిక నాయకులు ఆర్ అనసూయ, పేరం వెంకటేశ్వరరావు, ఎస్.కె నజీర్, మీరావలి, అల్లాబక్షు, తొత్తిడి స్వామి నాయుడు, వి రామారావు, ఎలమంద, కే రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం. సాయి కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు కే భార్గవ, ఏ సూరిబాబు, ఎస్ నాగేశ్వరరావు, ఉమాదేవి, బి దుర్గా, ఎస్ మరియమ్మ, ఎస్ మోహన్, ఎస్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై దృష్టి సారించండి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలపరిషత్తులో నిధుల దుర్వినియోగం అంశంపై దృష్టి సారించాలని బుధవారం సామాజిక కార్యకర్త బొట్ల శివసత్యనారాయణ, జనసేన నాయకులు వినతిపత్రం అందజేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారి, ఒక చిరుద్యోగితో కలసి పెద్దఎత్తున నిధులను పక్కదారి పట్టించినట్లు వారు ఆరోపించారు. ఈ విషయమై పత్రికల్లో వచ్చిన కథనాలు, గతంలో తాము చేసిన ఆందోళన, ఉన్నతాధికారులకు ఫిర్యాదుల నేపథ్యంలో పాలకవర్గం విచారణ కోరి, ప్రజలకు స్పష్టతనీయాలని వారు తమ వినతిపత్రంలో కోరారు. జనసేన మండల అధ్యక్షుడు షేక్ యాసిన్, నాయకులు నందమూరి వెంకటేశ్వరరావు ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావులకు అందజేశారు.

తూతూమంత్రంగా సమావేశం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సంబంధించిన సమాచారం పలువురు ఎంపీటీసీ సభ్యులకే కాక, పాత్రికేయులెవరికీ అందించకుండా గుట్టు చప్పుడు కాకుండా సమావేశం నిర్వహించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మండలపరిషత్తు నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయనే విషయమై సభ్యులు ప్రశ్నించే అవకాశాలు ఉండటంతో ఇలా వ్యవహరించారని తెలుస్తోంది. ఈ విషయమై ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షిని వివరణ కోరగా, త్వరలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే అవకాశం ఉండటంతో త్వరితగతిన సమావేశం నిర్వహించామన్నారు. సభ్యులు, పాత్రికేయులకు సమాచారం ఇవ్వాలని తాము సూచించినా, అనారోగ్య కారణాలతో సిబ్బంది పాత్రికేయులకు సమాచారం అందించలేదని తెలిసిందన్నారు. సభ్యులకు సమాచారం ఇచ్చి, కోరం పూర్తయిన అనంతరమే సమావేశం జరిపామని వివరించారు.

రోడ్డుప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: చాట్రాయి మండలంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో విస్సన్నపేట మండలానికి చెందిన యువకుడు మృతి చెందారు. నరసాపురం గ్రామానికి చెందిన కంచర్ల శ్రీనివాసరావు కుమారుడు మణికంఠ(27) ఖమ్మం జిల్లా వెంసూరు మండలం వెంకటాపురం గ్రామం నుంచి ద్విచక్రవాహనంపై వస్తుండగా ప్రమాదం సంభవించింది. వాహనం అదుపుతప్పి, రహదారి మార్జిన్లో సెల్ఫోన్ కంపెనీ తవ్విన గోతిలో పడటంతో అతను అక్కడికక్కడే మృతి చెందారు. చాట్రాయి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీ కార్యాలయ ప్రారంభానికి తరలిన నేతలు

విశాలాంధ్ర-ఎ కొండూరు : ఎ కొండూరు మండలం నుండీ తిరువూరు నియోజకవర్గ వైసీపీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఎంపీపీ కలసాని నాగలక్ష్మి చెన్నారావు అధ్వర్యంలో బుదవారం కంభంపాడు గ్రామం నుండి వివిధ గ్రామాల నుండి వచ్చిన వైసీపీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో భారీ బైక్ ర్యాలీతో తిరువూరు నియోజకవర్గ వైసిపి కార్యాలయ ప్రారంభోత్సవానికి వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పీఏసీఎస్ అధ్యక్షులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

టీడీపీ సీనియర్ కార్యకర్త బాషా మృతి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తెలుగుదేశం సీనియర్ నాయకులు షేక్ బాషా బుధవారం విజయవాడ నుంచి బైక్ పై పెనుగంచిప్రోలు వస్తూ ఉండగా మార్గమధ్యలోని రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.. విషయం తెలుసు కున్న టీడీపీమండల అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఆలయ మాజీ చైర్మన్లు నూతలపాటి. కేశవరావు, కర్ల వెంకట నారాయణ, వాసిరెడ్డి బెనర్జీ, లగడపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు తదితరులు నివాళులర్పించారు.

సమాచారం చేరవేసేందుకు పటిష్ట ఏర్పాట్లు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సమగ్ర సచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సమాచార, పౌర సంబందాల శాఖ కమిషనర్ విజయకుమార్‌రెడ్డి సంబందిత అధికారులను ఆదేశించారు. సాదారన ఎన్నికల సందర్భంగా మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేట్ మోనిటరింగ్ కమిటీ, మీడియా మోనిటరింగ్ కమిటీ, సోషల్ మీడియా మోనటరింగ్ కమిటీలు అవసరమైన ఏర్పాట్లుకు కమిషనర్ బుధవారం స్థానిక ప్ర భుత్వ అతిధి గృహంలోని డీపీఆర్‌వో కార్యాలయాన్ని సందర్శించారు. వచ్చే సాదారణ ఎన్నికల నేపథ్యంలో సమాచార శాఖ కార్యాలయం ద్వారా ప్రత్యేక సేవలు అందించేందుకు చేయాల్సిన ఏర్పాట్లుపై సమీక్షించారు. జిల్లాలోని ఏడు నియోజక అసెంబ్లీ, ఒక పార్లమెంట్ వర్గాలున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో ఏ అభ్యర్థి ఎంత మెజార్టీతో గెలిచింది, సమీప ప్రత్యర్థి పోలైన ఓట్లు తదితర వివరాలతో సమాచారాన్ని ప్రత్యేక బోర్డుల ద్వారా ప్రదర్శించాలని సూచించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా ఎన్నికల అధికారి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ, మీడియా సెల్, సోషల్ మీడియా సెల్ ద్వారా విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సూచనలను పరిగణలోకి తీసుకుని అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఐపీఆర్‌వో సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ.మోహనరావు, డివిజనల్ పీఆర్‌వో కే.రవి, ప్రచార సహాయకులు వీవీ.ప్రసాద్ పాల్గొన్నారు.

శివతత్వాన్ని చాటిన నృత్య ప్రదర్శనలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : జె ఎం ఎస్ నాట్య వేద అకాడమీ ఆఫ్ మ్యూజిక్ అండ్ డాన్స్ నెలవారీ కార్యక్రమాలలో భాగంగా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై కూచిపూడి శివారాధన పేరిట జరిగిన కూచిపూడి నృత్యాంశాలు ఆద్యంతం శివతత్వాన్ని చాటాయి. కూచిపూడి నాట్య రంగాన జంగం సోదరీమణులుగా గుర్తింపు పొందుతున్న యువ నర్తకీమణులు మనీషా, శిరీషా చక్రవర్తిలు నృత్య దర్శకత్వంలో అకాడమీ నాట్యాభ్యాసకులు పూజిత, రిచిత, గేయం, సంహిత, మౌనిక, తన్మయి, జాన్వి, దీక్ష, శ్లోక, శ్రీమయి, విన్మయి తదితరులు శివ లీలలు, శివతాండవం, శివ స్తుతి, శివ శివ భవ శరణం, కృష్ణ శబ్దం, రావణాష్టకం వంటి ఇత్యాది అంశాలను రమణీయంగా ప్రదర్శించారు. నృత్య నిర్వహణ జంగం విజయకుమార్ చేశారు.

కూచిపూడి నాట్యం భారతీయ సంస్కృతికి దర్పణం...

భారతీయ సంస్కృతికి పట్టుకొమ్మలైన సంప్రదాయ నాట్యాలలో కూచిపూడి నాట్యం అంతర్జాతీయంగా విశిష్టతను చాటుకున్నదని, చిన్న వయసులోనే విశేష ప్రతిభ కనబరుస్తూ నాట్య కళాకారులకు సంగీతం, లయ వాయిద్య, సాహిత్యం పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని వాటినీ అభ్యసిస్తూ నాట్యప్రస్థానాన్ని కొనసాగిస్తున్న జంగం సోదరీమణులు అభినందనీయులని సభాధ్యక్షులుగా విచ్చేసిన డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. ఎంతోమందికి నాట్య శిక్షణనిస్తూ వేదికలు కల్పించడం హర్షించదగినదని అంటూ మనీషా, శిరీషాలను ఆశీర్వదించారు. ముఖ్య అతిథులుగా గ్రంథాలయం కమిటీ అధ్యక్షుడు దోగిపర్తి శంకరరావు, కార్యదర్శి నీలం దుర్గారావు, మద్దాలి శ్రీనివాస కుమార్ లు మాట్లాడుతూ శివ తత్వాన్ని చాటుతూ ప్రదర్శించిన నృత్యాంశాలు ఆధ్యాత్మికతను ప్రబలం చేశాయని, భారతీయ కళలు మానసిక వికాసానికి దోహదమవుతూ, నాట్యం శారీరక దారుఢ్యాన్ని కూడా కలిగిస్తుందన్నారు. పర్యవేక్షణ జంగం శ్రీనివాస చక్రవర్తి చేశారు.

కేశినేనికి వజ్రాల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-ఏ కొండూరు : రేపూడి గ్రామానికి చెందిన సర్పంచ్ వజ్రాల సత్యవేణి బ్రహ్మారెడ్డిలు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ నానికి తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాసులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా సత్య వేణి బ్రహ్మారెడ్డిలు మాట్లాడుతూ బుధవారం తిరువూరు నియోజకవర్గ వైసిపి కార్యాలయ ప్రారంభోత్సవంలో భాగంగా మా గ్రామానికి మంచినీటి అవసరానికి రూ. 2,50లక్షల విలువచేసే మంచినీటి ట్యాంకర్ ను అందించడం హర్షించదగ్గ విషయమని వారు అన్నారు .

టీడీపీ-జనసేన కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వీరులపాడు: టీడీపీ నాయకులు కేశినేని చిన్ని, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లు వీరులపాడు మండలంలోని జగన్నాథపురం, నరసింహారావుపాలెం, చెన్నారావుపాలెం, అల్లూరు, గూడెంమాధవరం గ్రామాలలో బుధవారం పర్యటించారు.

నగరానికి తలమానికం రిటైనింగ్ వాల్ పార్క్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కృష్ణానదీ తీరాన ఆహ్లాదకరమైన వాతావరణంలో రిటైనింగ్ వాల్ వెంబడి అత్యంత సుందరంగా నిర్మాణమవుతున్న రిటైనింగ్ వాల్ పార్క్ నగరానికి తనలమానికంగా నిలుస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా కనకదుర్గ వారధి దగ్గర నుండి పోలీస్ కాలనీ డిపి స్టేషన్ వరకు నిర్మాణమవుతున్న రిటైనింగ్ వాల్ పార్క్‌ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రివర్ ఫ్రెంట్ పార్క్ ప్రజలను ఎంతగానో ఆకర్షించాలని, కాలుష్య రహిత వాతావరణాన్ని కల్పించేలా ఈ పార్క్ లో అత్యంత సుందరమయిన మొక్కలు నాటాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్లాంటేషన్స్ డిజైన్ ను ఖరారు చేశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అజిత్‌సింగ్ నగర్, ఎక్సెల్ ప్లాంట్‌లోని ఇన్‌పర్‌మేషన్ పార్క్‌ను పరిశీలించారు. వర్షపు నీటి నిల్వ ఏర్పాటుకు చేస్తున్న గజిబో'నుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పార్క్‌ల నిర్మాణ పనులు త్వరితిగతిన పూర్తి చేసి తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వ్యర్థ పదార్థాల నిర్వహణ గురించి అవగాహన పెంచడమే కాకుండా ప్రజలను చైతన్యపర్చి వ్యర్థ పదార్థాల నిర్వహణలో నగరాన్ని అత్యుత్తమ స్థానంలో నిలపాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్‌లు మహేష్, సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు, ఈఈ ఏఎస్ఎన్.ప్రసాద్, డీఈ పురుషోత్తం. వెహికల్ డిపో డీఈ ఖరీముల్లా, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ద్వారా 2019 నుండి తిరువూరు నియోజకవర్గంలోమాకు ఎలాంటి సౌకర్యాలు రావడం లేదని ప్రమాద బీమా, పెళ్లి కానుక ,వైద్య సహాయం, ఆడపిల్లల కాన్పులకి సంబంధించిన పథకాలు 2019 నుంచి ఆపివేయడం జరిగిందని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఎన్ .దుర్గాప్రసాద్ కు ప్రజా వేదికకు న్యాయ నిర్ణీతగా వచ్చిన సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్. ఉమర్ వలి, మండల అధ్యక్షులు కోట. వెంకట అప్పారావు, మండల భవన నిర్మాణ కార్మికుల కలిసి వినత పత్రం ఇచ్చారు.

9,10 తేదీల్లో పౌరహక్కుల సంఘం 50 వసంతాల ముగింపు సభ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : జీవించే హక్కు కోసం పౌరప్రస్వామిక హక్కుల కోసం 50 సం.లుగా పోరాటం చేస్తున్న పౌరహక్కుల సంఘం 50 వసంతాల సభలను ఈనెల 9,10 తేదీల్లో హైదరాబాద్ సుందరయ్య భవన్ లో నిర్వహిస్తున్నామని ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్.చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నాయకులు పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటాలను సమర్ధించి వారి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయటమే తమ విధానం అన్నారు. ప్రజల హక్కులు పాలకుల భిక్షకాదన్నారు. నేడు మనం అనుభవిస్తున్న హక్కులన్ని ప్రజలు పోరాడి సాధించుకున్నవే అన్నారు. సామాజిక సంబంధాల్లో స్వేచ్ఛ,సమానత్వం, మానవీయత కోసం ఉద్యమించడమే సరైన పద్ధతి అన్నారు. ప్రస్వాస్వామిక దేశాల్లో కుడా ప్రజల ప్రజాస్వామిక అకాంక్షలపై వారు చేసే పలు రకాల పోరాటంపై పాలకులు వివిధ రూపాల్లో అణచివేతను ప్రయోగిస్తున్నారు ఆ అణిచివేతను ప్రశ్నించటమే పౌరహక్కుల సంఘాల కర్తవ్యం అన్నారు.తమ సంఘం ఏర్పడినప్పటి నుండి వాటిపైనే పోరాటాలు చేస్తున్నామన్నారు.9,10 తేదిల్లో జరిగే సభలకు మాజీ కేంద్ర సమాచార కమీషనర్ డాక్టర్ మాడబూషి శ్రీధర్, పౌరహక్కుల సంఘం సీనియర్ నేత ప్రొఫెసర్ హరగోపాల్,సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి,సామాజికవేత్త హర్షమందర్,వంటి ప్రముఖుల వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం సహాయక కార్యదర్శి టీ.ఆంజనేయులు, ఇప్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.పోలారి, పిడిఎమ్ రాష్ట్ర నాయకులు ఎన్.క్రాంతికుమార్, విరసం నాయకులు అరసవిల్లి కృష్ణ పాల్గొన్నారు.

CHANGE OF SURNAME

My Maiden name is **DHURJATEY INDIRA.** I married Cherla Krishna Mohana Sastry, # 29-13-70, Kaleswararao Road, Suryaraopet, Vijayawada - 520 002. Hence, I have changed my surname as **CHERLA** and henceforth my name is known and called as **CHERLA INDIRA** as per notarized affidavit.

ప్రకటన యిందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ అయిన విజయవాడ కాపురస్తులు ప్రభుదాస్ గారి భార్య మాలావత్ హేమ గారు, నెట్స్ డెవలపర్స్, విజయవాడ వారి తరపున మేనేజింగ్ పార్టనర్ యాదంరెడ్డి సీతారాం మోహనరావు మరియు పార్టనర్ కోయ శివపార్వతి గార్లతో విక్రయ బయానా అగ్రిమెంటును 05-03-2024న తేదీన వ్రాయించుకొని, అదే రోజున వారికి కొంత అమౌంట్ అడ్వాన్సు రూపంలో నెట్స్ ద్వారా వారి బ్యాంకు లోను అమౌంటును చెల్లించియున్నారు మరియు గడువు కాలం 30 రోజులు అయివున్నది. అయితే నా క్లయింట్ కొనుగోలు చేయుటకు సిద్ధపడిన ఆస్తి వివరం: ఎ-షెడ్యూలు: యస్.టి.ఆర్. జిల్లా, గుణదల నబీ రిజిష్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన, విజయవాడ టౌన్, గుణదల ఆర్.యస్.నెం. 394/2, 394/3, శివరామరాజు వీధి, డోర్ నెం. 54-16-6/1, పాత అసెస్మెంటు నెం. 294400, కొత్త అసెస్మెంటు నెం. 1073151360 దాఖలా చ॥గ॥ 395.0లు స్థిరాస్తి నివేశన స్థలంనకు హద్దులు: తూర్పు గద్దె ప్రభ్యూష, చౌదరి మరియు యితరుల ఆస్తి హద్దు అ. 54.5లు; దక్షిణం: యాట్లగడ్డ ప్రవీణా గారి ఆస్తి హద్దు అ. 65.3లు; పడమర: మున్సిపల్ రోడ్డు అ 54.5లు; ఉత్తరం: ఉప్పలపాటి అరుణ కుమారి గారి ఆస్తి హద్దు అ. 65.3లు. యీ నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 395.0లు లేక చ.మీ. 330.271 గ్ల స్థిరాస్తి నివేశన స్థలములో అనిర్విభజ్య అవిభాజ్య హక్కుగల చ॥గ॥ 75.0లు లేక చ.మీ. 62.70లు స్థిరాస్తిన్ని మరియు బీ షెడ్యూలు: పై తెల్పబడిన స్థిరాస్తిలో నిర్మించి యున్న శ్రీ శేషాద్రి నిలయం అనే గృహ సముదాయములోని (జి+4) ఫోర్త్ ఫ్లోర్ ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: స్టెయిర్ కేస్, ఓపెన్ టు స్కై, దక్షిణం ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, యీ నాల్గు హద్దుల మధ్య గల ఫ్లాట్ బిల్ట్‌అప్ / ప్లింథేరియా చ॥అ॥ 2060.0లు కామన్ ఏరియా చ॥అ॥ 295.0లు మరియు రెండు కార్ పార్కింగులకు కలిపి చ॥అ॥ 270.0లు మరియు యిందరి యావత్తు యూజ్‌మెంటు హక్కులతో సహా విక్రయ ఖరారు పొంది యున్నారు. మరియు నా క్లయింట్ శ్రీ శేషాద్రి నిలయంలోని ఫోర్త్ ఫ్లోర్ ఫ్లాట్‌ను కొనుగోలు చేయుటకు పై స్థిరాస్తి హక్కుదారులు లోను పొందిన బ్యాంకు నుండి ఎన్.ఓ.సి. ఈ రోజున తెచ్చియున్నారు. నా క్లయింట్ పై స్థిరాస్తిని రిజిష్టరు చేయించుకొనుటకు సిద్ధపడి యున్నారు. కావున ఒకవేళ ఈ స్థిరాస్తిపై ఎవరికైనా ఎమైనా అభ్యంతరములు మరియు క్లయిములు వున్నయెడల ఈ తేది లగాయితు 7 రోజులు లోపుగా ఈ క్రింది చిరునామ